జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 27 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 4

### కాళేశ్వరం ఇంజనీర్ హరీరామ్
## బంధువుల ఇళ్లపై ఏసిబి సోదాలు



**లక్ష్మీదేవిపల్లి,ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** లక్ష్మీ దేవిపల్లి మండలం ఎదురుగడ్డలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ (కాళేశ్వరంలో) ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇ యన్ సి ) భూక్య హరీరామ్ బంధువుల ఇళ్ల లో శనివారం ఉదయం 5:30 నుండి ఏసీబీ డిఎస్పి వై.రమేష్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వ హిస్తున్నారు. విచారణ కొనసాగుతుంది కాగా భూక్య హరీ రామ్ సొంతూరు కొత్తగూడెం ఎదు రుగడ్డలో ఆయనకు నివాసం ఉంది. హైదరాబాద్ షేక్ పేట లోని హరిరామ్ నివాసంలో ఈ తెల్లవారుజాము

మిగతా 2 లో...



## సేవా భావమే...
# డాక్టరేట్‌కి బాటలు వేశాయి...



- సేవలు ఫలించి..డాక్టరేట్ వరించి.
- సేవల ఫలితం..డాక్టరేట్ అందలం..
- అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలకు అరుదైన గౌరవం.
- ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి (ఆసియా ఇంట ర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందజేత.
- తెలుగు రాష్ట్రాల్లో హరిబాబు కి పలువురి ప్రశంసల వర్షం.
- ఈ స్ఫూర్తి తో సేవలు మరింత విస్తృతం చేస్తానని, తనపై బాధ్యత పెరిగిందని హరిబాబు వెల్లడి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి ):** ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు.... పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రం కు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి( ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ ) ఆధ్వర్యంలో

మిగతా 2 లో...




# సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుపరచాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు , ఫామ్ పౌండ్స్ నిర్మాణం, త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ

మిగతా 2 లో...

## మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో రజోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

- నేడు గులాబీ మయంగా మారనున్న తెలంగాణ రాష్ట్రం
- కాంగ్రెస్ పార్టీకి దిమ్మ తిరిగేలా వరంగల్ సభ
- కెసిఆర్ కారణజన్ముడు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వనమా



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** 25 ఏళ్ల బి ఆర్ఎస్ రజోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కదలి వెళ్తున్నామని మాజీ మంత్రి వనమా వెంకటే శ్వరరావు తెలిపారు, శనివారం ప్రెస్క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వనమా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ రజోత్సవ సభకు పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివెళ్లి సభను జయప్రదం చేసేందుకు కార్యకర్తలు సిద్ధమయ్యారని అన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 1250 ఎకరాల్లో బహిరంగ సభ

మిగతా 2 లో...

## మదినిండా గులాబీ జెండా ఎగరాలి

- తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుకునే సమయం ఆసన్నమైంది
- కెసిఆర్ అంటేనే తెలంగాణ
- తెలంగాణ అంటేనే కెసిఆర్
- మాజీ ప్రభుత్వ విప్.. రేగా కాంతారావు



**కొత్తగూడెం, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు మాజీ ప్రభుత్వ విప్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలంగాణతల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి పార్టీ జెండా ఎగు రవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రేగా కాంతారావు మాట్లాడుతూ కేసీఆర్ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే కేసీఆర్. బీఆర్ఎస్ జెండా తెలంగాణకు అండా కేసీఆర్ ఒక్కరే అడుగుతో మొదలై ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు

మిగతా 2 లో...

## మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో రజోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన బి ఆర్ ఎస్ శ్రేణులు

(మొదటి పేజీ తరువాయి...)

వేదిక సిద్ధమైందని , పాల్వంచ కొత్తగూడెం నుండి వేల సంఖ్యలో పార్టీ శ్రేణులు వందలాది కార్లలో వెళ్లేందుకు జన సమీకరణ జరిగిందని, పార్టీ కార్యకర్తలు వరంగల్ వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వనమా తెలిపారు, వరంగల్ లో జరిగే బహిరంగ సభ ఒక చారిత్రాత్మకమైన సభగా రాష్ట్రంలో నిలుస్తుంది అన్నారు, భారతదేశ మొత్తం వరంగల్ సభపై దృష్టి పెట్టారని, తెలంగాణలోని ఊరు వాడ నుండి బహిరంగ సభకు ప్రజలు కదులుతున్నారని, బి ఆర్ఎస్ 25 సంవత్సరాల రథోత్సవ సభ వంద సంవత్సరాల వరకు గుర్తుండే విధంగా వరంగల్ బహిరంగ సభ కొనసాగుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగేలా వరంగల్ సభ ఉంటుందని, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కేందుకు ప్రజలు సిద్ధమయ్యారని, ఎన్నికలు ఎప్పుడు జరిగిన తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కెసిఆర్ ఒక కారణజన్ముడని వనమా అన్నారు, స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్ నుండి పార్టీ కార్యకర్తలు వరంగల్ సభకు నృత్యాలు చేస్తూ డబ్బు వాయిద్యాలతో ర్యాలీగా బయలుదేరుతారని తెలిపారు, ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కిలారు నాగేశ్వరరావు, వనమా రాఘవేంద్రరావు, బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కాంపల్లి కనకేష్, మల్లెల రవిచంద్ర, మల్లెల శ్రీరామ్ మూర్తి, రమణమూర్తి నాయుడు, కాల్వ ప్రకాష్ రావు, దాసరి నాగేశ్వరరావు, బి మధు చందు, చందు నాయక్, పూసల విశ్వనాథం, ఏం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మదినిండా గులాబీ జెండా ఎగరాలి





(మొదటి పేజీ తరువాయి...)

చేసి రాష్ట్రాన్ని సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసి, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం ప్రభంజనం సృష్టించారనీ అన్నారు. రేపు జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవం సభ ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనాలు సృష్టిస్తుంది. పల్లె జనం దండు కదులుతుంది. ప్రతి గుండె మదినిండా గులాబీ జెండా పట్టుకొని రజతోత్సవ మహాసభకు భారీగా తెలంగాణ ప్రజలు హాజరవుతున్నారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చేయకుండా, పేదలకు సంక్షేమం జరగకుండా, ఇచ్చిన 420 హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ఎన్నికక్షసాధింపులకు పాల్పడిన రాష్ట్రానికే కాదు చివరికి కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా కేసీఆర్ శ్రీరామరక్ష కానున్నారని అన్నారు. కష్టకాలంలో పార్టీకి తోడుగా ఉంటె ప్రజల నష్టకాలంలో పార్టీ నీడగా ఉంటుంది. నాయకులకు, కార్యకర్తలకు లడ్డు తినిపించి పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టార్ ఫ్రూట్ మొక్కని నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఇంచార్జి కర్నే మురళి భద్రాద్రి జిల్లా అన్ని మండలాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమాన శ్రేణులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుపరచాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ,పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. భూమి ఉన్నవారికి ఆయిల్ పంపు, పందుల పెంపకం, పాడి పరిశ్రమ, పవర్ లోడర్ వంటివి భూమి లేని వారికి చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పిండి మిల్లు వంటి యూనిట్లు స్థాపించడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటుందని తెలియచెప్పాలన్నారు. జల్ సెంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమం లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి జిల్లాలో అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన , ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్లు తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# సేవా భావమే..డాక్టరేట్ కి బాటలు వేశాయి...

(మొదటి పేజీ తరువాయి...)



శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న తనం నుంచి పడ్డ కష్టాలు అతన్ని ఉంటది గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయి అన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చా అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల నిర్వహణ



**ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి హై స్కూల్ లో వేసవి సెలవుల్లో భాగంగా 7, 8, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు పూర్తి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జియం వీసం. కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28వ తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ను సంప్రదించాలన్నారు.

## కాళేశ్వరం ఇంజనీర్ హరీరామ్ బంధువుల ఇళ్లపై ఎసిబి సోదాలు

(మొదటి పేజీ తరువాయి...)



నుంచి ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతుల, రుణాల అంశంలో కీలకంగా వ్యవహరించిన హరిరామ్.. కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ ఎండీగా ఉన్నారు. హరీరామ్ బంధువుల ఇళ్లపై హైదరాబాద్ సహా మొత్తం 15 చోట్ల ఏసీబీ దాడులు, ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తి లో సైతం ఈ రోజు ఏసీబీ దాడి జరిగింది.

# ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

▪ ఎంపీడీవో జమలా రెడ్డి



బూర్గంపహాడ్,ఏప్రిల్ 26,ప్రజాజ్యోతి : ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు మొరంపల్లి బంజర్ చేయూత ట్రస్ట్ వారు సౌజన్యంతో పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ లు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. గత ఏడాదిన్నర కాలంలో చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్య వైద్య రంగాలలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడుతూ ఆర్థిక సహాయం అందించడం వాటితో పాటు నిరుపేద కుటుంబాలలో ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా చేయూత ట్రస్ట్ నుంచి చేపట్టటం మానవత్వానికి మారుపేరుగా చేయూత ట్రస్టు నిలబడటం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలన్నారు. నిరుపేద నిరుద్యోగుల కోసం త్వరలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి కోచింగ్ కు అవసరమైన విలువైన డిక్షనరీలు గ్రంధాలయంలో అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని చేయూత ట్రస్ట్ తో పాటు నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ కూడా గత 15సంవత్సరాల నుండి విశేష సేవలు అందిస్తూ జిల్లాలోనే మంచి గుర్తింపు పొందిందని వారు గుర్తు చేశారు. అభాగ్యులకు అండగా మొరంపల్లి బంజర్ లో ఉన్న ట్రస్టులు పనిచేయటం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లాలో మొదటి స్థానం మొరంపల్లి బంజరు గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ముందుండటంతో మండల అభివృద్ధి అధికారి జమలా రెడ్డికి, పంచాయతీ కార్యదర్శి భవానికి ట్రస్ట్ బృందం శాలువా కప్పి మెమెంటోను అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, పినపాక పంచాయతీ కార్యదర్శి విజయ్, చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి, చేయూత ట్రస్టు గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షు లు కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సి రెడ్డి, చేయూత ట్రస్టు సభ్యులు కిషన్, శనగ మల్లేశ్వరరావు, బాలు, వెంకటరామిరెడ్డి, ఆదిరెడ్డి, నాగిరెడ్డి, పం చాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులో 5 శాతం మినహాయింపు



ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి: ఆస్తి పన్నుల చెల్లింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎర్లీ బర్డ్ స్కీమ్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్నులో 5 శాతం మినహాయింపు ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కమిషనర్ మాట్లాడుతూ ఈ అవకాశం ఏప్రిల్ 30వరకు మాత్రమే అన్నారు. సెలవు దినాలలోనూ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి ఇల్లందు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఇది భారతదేశ సమైక్యతపై దాడి

▪ పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

▪ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు : సంకా ప్రసాద్



అశ్వారావుపేట, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి: జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నామని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ అన్నారు. శనివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో బంద్ పాటిస్తూ, వివిధ పార్టీలు, పలు సంఘాల నాయకులతో కలిసి ప్రధానకూడలిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందుస్తాన్ జిందాబాద్ నినాదాలు మారుమోగాయి. ఈ సందర్భంగా సంక ప్రసాద్ మాట్లాడుతూ ఈ దారుణ మారణకాండకు ప్రేరేపించిన వారిని, చేసినవారిని కఠినంగా శిక్షించాలన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడుల్లో 26 మంది పర్యాటకులను అమానవీయంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను, వారికి సహకరించిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని, బాధితుల కుటుంబాలకు, తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నేరపూరితం, అన్యాయమైన ఈ దారుణ చర్యలను ఎవ్వరు ఉపేక్షించకూడదన్నారు. దాడిలో పాల్గొన్నవారు, ప్రేరేపించినవారు, ఆర్థికంగా సహకరించిన వారంతా ఈ హత్యలకు జవాబుదారీగా ఉండాల్సిందేనని ఈ విషయంలో నిందితులకు కఠిన శిక్ష లు పడలన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, పలు పార్టీలు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ బహిరంగ సభకు కదిలివెళ్దాం

▪ బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు



భద్రాచలం , ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి : 25 ఏళ్ల బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భద్రాచలం నుంచి పెద్దసంఖ్యలో కదిలివెళ్దామని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలివెళ్లి సభను జయప్రదం చేయాలని కోరారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 1250ఎకరాల్లో బహిరంగ సభ వేదిక సిద్ధమైందని, భద్రాచలం మండలం నుంచి 40 కార్లలో వెళ్లేందుకు జనసమీకరణ జరుగుతుందని, వివిధ వార్డుల నుంచి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కో-కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయప్రేమ్కుమార్, మహిళా నాయకురాలు సీతామహాలక్ష్మి, యువజన నాయకులు డానియేల్ ప్రదీప్, కార్మిక విభాగం నాయకులు చిట్టిమళ్ల అనిల్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే పోస్టర్స్ ఆవిష్కరణ




టేకులపల్లి, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి : భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్స్ ను శనివారం తుమ్మల చేలక గోదాం హమాలీ కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ స్కీం వర్కర్లని రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు. అసంఘటిత కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని వారు కోరారు. మేడే కార్యక్రమంలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కష్టజీవులకు, కార్మికులకు వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో భూక్య మహేష్, ఊకే శ్రీరాములు, సురేష్, భూక్య దేసు,భూక్య రవి, జి.బాపూ సింగ్, బాదావత్ బిచ్చు, బి.బనిశి తదితరులు పాల్గొన్నారు .

## గంజాయి నిర్మూలనలో ఎస్సై విజయలక్ష్మి మార్కు

▪ రివార్డుతో అభినందించిన డీజీపీ



భద్రాచలం టౌన్,ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణంలో ఎస్సై-1గా విధులు నిర్వహించిన జి.విజయలక్ష్మికి అరుదైన గౌరవం దక్కింది. మూడు రాష్ట్రాలకు అనుబంధమైన భద్రాచలం చెక్ పోస్టు మీదుగా గంజాయి తరలివెళ్లకుండా అరికట్టడంలో తన ప్రతిభను చాటుకున్నారు. విజయలక్ష్మి కృషికి పోలీసుశాఖ డీజీపీ శనివారం రివార్డు అందించి అభినందించారు. ఈ రివార్డుకు మొత్తం 65 మంది పోలీసులు ఎంపికవ్వగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 35మంది పోలీసు అధికారులు ఎంపికకాగా అందులో మహిళా పోలీసు అధికారిణిగా విజయలక్ష్మి మాత్రమే ఉండటం విశేషం.

## ఏకలవ్య మోడల్ స్కూల్ లో సీట్లు సాధించిన బ్రిలియంట్ విద్యార్థులు





బూర్గంపహాడ్,ఏప్రిల్ 26,ప్రజా జ్యోతి : ఏకలవ్య మోడల్ స్కూల్ శనివారం విడుదల చేసిన ఫలితాలలో సారపాక బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు బి.కార్తీక శ్రీ , కె.హర్ష గగన్ లు సీట్లు సాధించారు. వారికి బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డా.బి ఎన్ ఆర్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బి ఎన్ ఆర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచం లో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం



అన్నపురెడ్డిపల్లి,ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకము, అష్టోత్తరము, గోత్రనామార్చనలు, పుష్పార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వెంకటేశ్వర స్వామివారి కళ్యాణాన్ని సాంప్రదాయ రీతిలో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో కళ్యాణం జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా కన్వీనర్ గా మోకాల్ల రమేష్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** భద్రాచలం అభ్యుదయ గిరిజన భవన్ లో జరిగిన జిల్లా నిర్మాణ సదస్సులో జిల్లా కన్వీనర్ గా మోకాళ్ళ రమేష్, కో కన్వీనర్ గా ఈసం కృష్ణ మరో 15 మంది సభ్యులతో కమిటీని ఎనుకున్నారు. ఈ కమిటీని రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కంగారును తక్షణమే నిలిపివేయాలి అని, ఆదివాసీలపై దాడులను ఆపాలి అని ఆదివాసి హక్కులు అయిన అటవీ హక్కుల చట్టం, పీసా యాక్ట్, 1/70 పకడ్బందీగా అమలు చేయాలని, అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలపై అక్రమ కేసులు నిలిపివేయాలని, ట్రైబుల్స్ సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలి ఇవ్వాలని, అన్ని కులాల వర్గీకరణ చేసినట్టుగానే ఎస్టీలకు కూడా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతంలో ఉంటున్నగోదావరి ముంపు ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులకు ఆదుకోని నిర్వాసితులకు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని,ఏజెన్సీలో ఉన్న సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతాలకు ఇవ్వకుండా బయట మైదాన ప్రాంతాలకు తరలించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆదివాసుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఐటిడిఎ లో ట్రైబల్ అధికారులను నియమించాలని అన్నారు. ఈ సదస్సులో తీర్మానాలను ఎఐటీఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం ప్రతి పాదన చేయగా సభ సభ్యులు ఆమోదించారు.

## విడో పెన్షన్ ఆర్డర్స్ అందించిన జియం



**ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పని చేసిన మాజీ ఉద్యోగి యండి. తాజుద్దీన్ భార్యలకు శనివారం ఏరియా జియం వీసం.కృష్ణయ్య విడో పెన్షన్ ఆర్డర్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తాజుద్దీన్ కు ఇద్దరు భార్యలు కావడంతో వితంతువు పెన్షన్ కోర్టుకు వెళ్లడంతో వారికీ సంబందించిన వితంతు పెన్షన్ మంజూరు కాలేదన్నారు. ఏరియా మేనేజ్మెంట్ ప్రత్యేక శ్రద్ధ వహించి 30 సంవత్సరాల క్రితానికి సంబంధించిన పెన్షన్ వివరాలను అందిస్తూ రీజినల్ కమిషనర్ సీయంపియఫ్ విభాగం వారితో సంప్రదించి తాజుద్దీన్ భార్యలైన యాకూబ్ బి, కారిమునిసా బేగం లకు రావాల్సిన పెన్షన్ ఆర్డర్లు మంజూరు చేపించడం జరిగిందన్నారు. అనంతరం రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి సంబంధించిన పెన్షన్,సియంపిఎఫ్ వివరాలను సకాలంలో అందించడంతో సీయంపిఎఫ్ క్లెయిమ్ సకాలంలో రావడంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, గుర్తింపు సంఘ జనరల్ సెక్రటరీ లచ్చిరం, ప్రాతినిధ్య సంఘ నేత జి.యాదగిరి, క్లర్క్ అపర్ణ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

**ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియా సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు లోపు వయసు కలిగిన పిల్లలకు ఈ నెల 29 నుంచి సాయంత్రం 5:30 గంటల నుంచి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జియం వీసం. కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పట్టణ విద్యార్థిని, విద్యార్థులు 18 సంవత్సరాలలోపు వయసు కల్గి ఆసక్తి ఉన్న వారు జియం కార్యాలయం పర్సనల్ విభాగంలోని సేవా సమితి నందు సంప్రదించాలని కోరారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో ఫుట్ బాల్ 25 మంది, బాస్కెట్ బాల్ 20 మందికి నిపుణులైన శిక్షకులచే కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉత్పత్తి స్టాల్లో వస్తువులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

- భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు భారత్ సమ్మిట్ లో విశేష ఆదరణ
- కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనతో శిల్పారామంలో ప్రత్యేకమైన ప్రదర్శన స్టాల్ లు
- సాంప్రదాయ గద రూపం ఆకర్షణగా.. మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న ఆసక్తి
- భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు విస్తరిస్తున్న అవకాశాలు




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ ఆదేశానుసారం, 2025 ఏప్రిల్ 26న హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళల ఉత్పత్తులకు ప్రత్యేకంగా స్టాల్లు ఏర్పాటు చేశారు.గతంలోకలెక్టర్ ఆలోచన మేరకు, మార్చి 9న హైదరాబాద్ మాదాపూర్‌లోని నాలెడ్జి సిటీలో నిర్వహించిన "రన్ ఫర్ హర్" కార్యక్రమంలో కూడా జిల్లా మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించి విశేష ఆదరణ పొందిన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ అనుభవం తో మరింత ప్రేరణ పొందిన మహిళ లు, నేడు భారత్ సమ్మిట్‌లో మరింత విస్తృత స్థాయిలో తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ , మహిళా సమాఖ్యలకు చెంది న మహిళలు హాజరై, పలు రకాల పిండి వంటల ప్రదర్శన చేశారు. అదేవిధంగా వెదురు , సిమెంట్‌తో తయారు చేసిన సంప్రదాయ గదలు, కోయ కల్చరల్ ఆర్ట్స్ అండ్ వుడ్ క్రాఫ్ట్స్ జి సి సి, ఐటీడీఏ తయారు చేసిన వివిధ ఉత్పత్తులు కూడా ఈ స్టాల్‌లో ప్రదర్శించారు, జిల్లా కలెక్టర్ సొంత ఆలోచన మేరకు, వ్యాయామానికి ఉపయోగించే విధం గా వెదురు, సిమెంట్ మిశ్రమంతో రూపొందించిన ప్రత్యేకమైన గదలు ఏర్పాటు చేశారు ,ఈ వినూత్న రూప కల్పన సందర్శకులను విశేషంగా ఆకర్షించింది.శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లకు మంచి స్పందన లభించినట్లు డి ఆర్ డి ఎ, డి పి ఎం నాగజ్యోతి తెలిపారు. మహిళలు గద ల తయారీదారుడు కృష్ణమూర్తి పాల్గొని ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా భద్రాద్రి కొత్తగూడెం ప్రతిష్టను మరింత పెంచారు.

## ఉగ్రవాదం నశించాలి, మానవత్వం వర్ధిల్లాలి

- ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ
- ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న 8 మసీదులకు చెందిన ముస్లిం కమిటీ సభ్యులు

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** కాశ్మీరులో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాదం నశించాలని, మానవత్వం వర్ధిల్లాలి అని ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీ మున్నా అజీమ్ సలీం ఫిరోజ్ తదితర మజీద్ కమిటీ పెద్దలు ఆకాంక్షించారు. శనివారం కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా మృతులకు సంఘీభావ శాంతి ర్యాలీని పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి యుబి రోడ్డు, మసీద్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం లౌకిక దేశంగా విరజిల్లుతుందని భారతదేశంలోని పౌరులందరూ కులమతాలకు అతీతంగా సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న భారత దేశంలో ఉగ్ర దాడులను సహించేది లేదని అన్నారు. కాశ్మీరు అందాలను తిలకించేందుకు వచ్చిన పర్యటకులపై విచక్షణారహితంగా దాడులు చేసి హత్య చేసిన ఉగ్రముఖలను కఠినంగా శిక్షించాలని కోరారు. అదే సందర్భంలో పర్యటకులకు కల్పించే భద్రత వైఫల్యాలపై కూడా మరోసారి సమీక్షించి సంధ్యాత్మక ప్రదేశాలలో భద్రత నిఘా పెంచాలని కోరారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి ఏ ఒక్క మతానికో కులానుకో చెందినది కాదని యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణించి ఉగ్రవాదం ఏ మతంలో ఉన్న అంతమొందించాల్సిందేనని వారు స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి భారతీయులందరూ మద్దతుగా నిలుస్తారని అందులో ఏ సందేహం లేదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఉగ్ర మొక్కలు చేసే విచ్చిన కర చర్యలను మతాల మధ్య చిచ్చులు పెట్టే ఆయుధంగా వాడుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వర్, ఆలీ, భాష, మస్తాన్, అలీ, సుభాని, జాకీర్, కరిముల, అలీ ఖాన్, అసాద్, సుభాన్, అక్బర్, తదితర మైనార్టీ ముస్లిం పెద్దలు ర్యాలీలో అగ్రభాగాన్ని నిలిచి కొవ్వొత్తులు పట్టి మతసామరస్యం వర్ధిల్లాలి. ప్రపంచశాంతి వర్ధిల్లాలి ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు.

**జాతీయ జెండా పట్టి ర్యాలీలో పాల్గొన్న ముస్లిం మహిళలు...** ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం మజీద్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ శాంతి ర్యాలీలో పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనటమే కాకుండా జాతీయ జెండాలను చేతపట్టి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మతసామరస్యం వర్ధిల్లాలి ఉగ్రదాడులను అరికట్టాలి అంటూ నినర్దిస్తూ ప్రదర్శన అగ్రభాగంలో నిలిచి తమ దేశభక్తిని చాటారు. ఉగ్రవాదం ఏ మతంలో ఉన్న ప్రమాదకరమని, భారతదేశం లౌకిక దేశంగా వర్ధిల్లాలని ఉగ్రదాడులను మతాలకు అంటగడుతూ చిచ్చులు పెట్టడం సరైనది కాదని అన్నారు. మొదటిసారిగా ముస్లిం మహిళలు వీధుల్లో కొచ్చి శాంతి ప్రదర్శన నిర్వహించడం పట్టణంలోనే ప్రత్యేకతను సంతరించుకుంది..




## విద్యాశాఖ సమగ్ర శిక్షాలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

- తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** విద్యాశాఖ సమగ్ర శిక్ష లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2300 మంది పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ ( పి టి ఐ ) లను టర్మినేట్ చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి డిమాండ్ చేశారు. పాల్వంచలో కార్యక్రమానికి వచ్చిన యాదగిరి సిఆర్పి లతో కలిసి ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మిగిలిన వారందరినీ మూడు రోజుల టర్మినేట్ చేసి మళ్లీ విధుల్లోకి తీసుకోవడం జరిగిందని కానీ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల విషయంలో మాత్రం వేసవి సెలవుల అనంతరం స్కూల్ ప్రారంభం నుంచి విధుల్లోకి తీసుకుంటాం అనే విధానం సరియైనది కాదనీ అన్నారు. 2025 జనవరి 6వ తేదీన సమ్మె విరమణ ఒప్పందాలలో పి టి ఐ లకు 12 నెలల వేతనం అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, అదేవిధంగా ఇప్పటి వరకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని, అంతేకాకుండా సమ్మె కాలంలో వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు చందర్లాల్ , నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, కిషన్, గంగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎస్సై 2

**ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఎస్సై 2 గా పదవి బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీనివాస్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ఎస్సై 2కు స్వీట్ తినిపించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య తదితరులు పాల్గొన్నారు.

